సాక్షి సంగారెడ్డి

ఆదివారం । 9 । ఫిబ్రవరి । 2025

ముగ్గురు మహిళలు అదృశ్యం

దుబ్బాక పట్టణంలో శనివారం ముగ్గురు మహిళలు అదృశ్యమయ్యారు.

వివరాలు 8లో ▸

సిమెంట్ వస్తువులకే డిమాండ్

జిల్లాలో నిర్మాణ పనుల్లో సిమెంట్ వస్తువుల వినియోగం పెరుగుతోంది.

వివరాలు 8లో ▸

ఎకరం వారికే తొలి భరోసా

ఎకరం సాగు భూములున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా నిధులు మంజూరు చేసింది.

వివరాలు 9లో ▸

న్యూస్‌లీల్

ప్రజావాణి రద్దు: కలెక్టర్

సంగారెడ్డి జోన్ : కలెక్టరేట్‌లో ఈ సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా రద్దైంది. ఈ మేరకు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం వెల్లడించారు.

హామీల అమలులో విఫలం

ఎమ్మెల్యే మాణిక్‌రావు

పాటిల్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే మాణిక్‌రావు విమర్శించారు. మండలంలోని గుంజోటి మాజీ ఎంపీటీసీ సభ్యుడు, బీజేపీ నాయకుడు దేశెట్టి పాటిల్ తన అనుచరులతో ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. సొంత గూటికి చేరిన పాటిల్‌కు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అమలు ఎలా జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మండలానికి ఒక్కో గ్రామం ఎంపిక చేసి ఆ గ్రామ ప్రజలకు మాత్రమే రైతు భరోసా, ఇతర పథకాలు ఇస్తే మిగిలిన గ్రామాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.

ఢిల్లీ ఫలితాల్లో కాంగ్రెస్‌కు గుండు సున్నా

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి రూరల్: కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకపోతే ఢిల్లీలో పట్టిన గతే తెలంగాణలో కూడా పడుతుందని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణలో హామీలు అమలు చేయకుండా ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రనా ఓట్లు పడవని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.

డంపింగ్ యార్డు ఏర్పాటు సరికాదు

సీపీఎం, నవభారత్ నిర్మాణం సంఘం నేతలు

ఆందోళన చేస్తున్న గ్రామస్తులు, నాయకులు

జిన్నారం (పటాన్‌చెరు): పర్యావరణానికి, ప్రజలకు ముప్పు వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని సీపీఎం, నవభారత్ నిర్మాణ యువ సేన నాయకులు డిమాండ్ చేశారు. ప్యారాసాగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంప్‌యార్డుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులకు మద్దతుగా రోడ్డుపై బైటాయించారు. డంప్‌యార్డు ఏర్పాటు సరికాదని ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. పర్యావరణంతో పాటు ప్రజలు, రైతులకు హాని కలిగించేలా ప్రభుత్వ తీరు ఉందని మండిపడ్డారు. ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.

సుడ 'చైర్'మన్ ఎవరో?

చివరిదశకు నామినేటెడ్ పోస్టు ఎంపిక ప్రక్రియ

- ప్రభుత్వ పరిశీలనలో చేర్యాల ఆంజనేయులు పేరు
- స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌లోగా ఉత్తర్వులు!
- ఇప్పటికే సీడీసీ, లైబ్రరీ, మార్కెట్ కమిటీ పదవుల భర్తీ

చేర్యాల ఆంజనేయులు

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి : సంగారెడ్డి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడ) చైర్మన్ పదవి ఎంపిక ప్రక్రియ చివరి దశకు చేరింది. ఎంతో కీలకమైన ఈ నామినేటెడ్ పోస్టును ఎవరికి కేటాయించాలనే అంశం కొలిక్కి వచ్చింది. ఈ పోస్టును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేర్యాల ఆంజనేయులు ఆశిస్తున్నారు. ఈ మేరకు ఈ పోస్టును బీసీ సామాజికవర్గానికి చెందిన ఆంజనేయులుకు కేటాయిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఆయనకే పోస్టు దక్కే అవకాశాలున్నట్లు హస్తం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. లేనిపక్షంలో కొత్త వారు తెరపైకి వచ్చే అవకాశాలు కూడా లేకపోలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ..

జిల్లాలో ఇప్పటికే ఒకటీ రెండు మినహా దాదాపు మార్కెట్ కమిటీల చైర్మన్‌లు, డైరెక్టర్, సీడీసీ చైర్మన్ పోస్టులు వంటి అన్ని నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తయింది. ఆత్మా కమిటీల నియామకం కూడా జరిగింది. సంగారెడ్డితోపాటు, జహీరాబాద్ సీడీసీ పోస్టుల్లో కాంగ్రెస్ పార్టీ నేతలకు అవకాశం కల్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోస్టు కూడా ఇచ్చేశారు. ఇక మిగిలింది సుడా చైర్మన్ పదవి. ఈ పోస్టుకు ఆంజనేయులు పేరు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రధాన అనుచరుల్లో ఒకరైన ఆంజనేయులు చాలా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఎంపీపీగా కూడా పనిచేశారు. కొద్దిరోజుల్లోనే ఈ నియామకానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశాలున్నాయని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు.

సంగారెడ్డి పట్టణం (ఫైల్)

నాలుగు నెలల క్రితం జీవో

సంగారెడ్డి పట్టణంతోపాటు, జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ సుడను ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్టోబర్ రెండో వారంలో ఈ సంస్థను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో నం.186ను జారీ చేసింది. జిల్లాలోని హెచ్ఎండీఏ గ్రామాలను మినహాయించి సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్, సదాశివపేట ఈ ఐదు మున్సిపాలిటీలతోపాటు, 466 గ్రామాలను ఈ సుడ పరిధిలోకి తెచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం 2024 అక్టోబర్ చివరి వారంలో ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఇప్పటివరకు ఈ సంస్థకు కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. సుడ పాలకవర్గంలో చైర్మన్‌తోపాటు, పలువురు డైరెక్టర్లను కూడా నియమించనున్నారు. చైర్మన్‌తోపాటు, ఈ డైరెక్టర్ పోస్టులు కూడా భర్తీ కానున్నాయి. ఓ వైపు ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే యోచనలో ఉంది. ఈ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోగా ఈ సుడ పాలకవర్గం పదవుల భర్తీకి సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గోకులం.. ఇది గిరికులం

గోమందల నిలయాలుగా మొదల్లకుంట, నర్సింగరావుపల్లి తండాలు

- జంట తండాల్లో 250 పైగా ఆవులు
- లేగ దూడలతో కాసులు
- గో సంపద పరిరక్షణలో గిరిజనులు
- ఒక్కో గో మాతకు ఒక్కో పేరు
- మలం, మూత్రంతో సేంద్రియ ఎరువులు తయారీ

సండే స్పెషల్

'గో రక్షణ –దేశ రక్షణ కంటే ఏ మాత్రం తక్కువ కాదు' అన్నాడు గాంధీజీ. అవును మేము సైతం ఆయన బాటలోనే అంటున్నారు పాపన్నపేట మండలం నర్సింగరావుపల్లి, మొదల్లకుంట తండా గిరిజనులు. చెంగు చెంగున దూకే లేగ దూడలు.. అంబా అని అరిచే.. గోమాతలతో ఆ రెండు తండాలు గిరికులాలుగా కాకుండా.. గోకులాలుగా కనిపిస్తాయి. నర్సింగరావుపల్లిలోని సామ్యా, తులసీరాం, అమ్రూ, లక్ష్మణ్, మొదల్లకుంటలోని ధర్మా, ఫకీరా కుటుంబీకులు తర తరాల నుంచి ఆవులను పెంచుతున్నారు. ఈ రెండు తండాల్లో కలిసి పదేళ్ల కిందట సుమారు వెయ్యి ఆవులుండేవి. ప్రస్తుతం సుమారు 250 వరకు ఆవులున్నాయి. 8లో

భట్టు మోహన్ రాజు, పాపన్నపేట(మెదక్):

రబీ పంటల సాగు నమోదు



సర్వేను పరిశీలిస్తున్న ఏడీఏ భక్షపతి

- వివరాలు సేకరిస్తున్న అధికారులు
- డిజిటల్ క్రాప్ సర్వే యాప్ వినియోగం
- 116 క్లస్టర్లుగా విభజించి సర్వే పనులు

జహీరాబాద్: జిల్లాలో రబీ సాగు పంటల నమోదుకు వ్యవసాయ శాఖ శ్రీకారం చుట్టింది. పంటల సాగు వివరాల సేకరణ కోసం నాలుగు రోజుల నుంచి వ్యవసాయ అధికారులు డిజిటల్ క్రాప్ సర్వే(డీసీఎస్) యాప్ ద్వారా సర్వే చేపట్టారు. జిల్లాలో 116 క్లస్టర్లను ఏర్పాటు చేసి ఏఈవోలకు సర్వే బాధ్యతలు అప్పగించారు. సర్వే చేసేందుకు ప్రతీ ఏఈవోకు 2వేల ఎకరాల భూమి, మహిళా ఏఈవోలకు 1,800 ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించారు.

సర్వే పర్యవేక్షణలో వ్యవసాయాధికారులు

ఏఈవోలు చేస్తున్న సర్వేలను మండల వ్యవసాయాధికారులు, ఏడీఏలు, జిల్లా వ్యవసాయాధికారి పర్యవేక్షిస్తారు. ప్రతీ పొలానికి వెళ్లి సర్వే చేయాల్సి ఉంటుంది. ప్రతీ గ్రామానికి సంబంధించిన మ్యాప్, ఏయే సర్వే నంబర్ల పొలాలకు ఎలా వెళ్లాలనేది ఈ యాప్ చూపుతుంది. సదరు సర్వే నంబర్‌లోని సబ్ సర్వే నంబర్ వద్దకు వెళ్లి 20 మీటర్ల దూరం వరకు యాప్ పని చేస్తుంది. ఇంతకుమించి ఎక్కువ దూరంలో ఉన్నట్లయితే యాప్ పని చేయదు.

సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం

జిల్లాలో రబీ పంటల సాగు సర్వే పనులను చేపట్టడం జరిగింది. ఏయే పంటలు ఎంతమేర సాగులో ఉన్నాయనే విషయం తెలుస్తుంది. డిజిటల్ క్రాప్ సర్వే యాప్ ద్వారా సర్వేను చేపట్టాం. త్వరలోనే సర్వే పనులను పూర్తి చేస్తాం.

– శివప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి–సంగారెడ్డి

ఇలా సర్వే చేస్తారు...

సబ్ సర్వే నంబర్ వద్దకు వెళ్లి అందులో ఏయే పంటలు సాగులో ఉన్నాయో దానికి సంబంధించిన ఫొటో తీస్తారు. ఇప్పటికే పంటలను కోసినట్లయితే అందుకు సంబంధించిన ఫొటో కూడా తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. పంట కోత వివరాలు కూడా నమోదు చేస్తున్నారు. గ్రామంలో ఎంత మేర భూమి ఉంది, అందులో ఎంత మేర సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మిగిలి ఉందనే వివరాలు వెంటనే యాప్‌లో చూపుతుంది. ప్రస్తుతం జిల్లాలో ప్రధానంగా చెరుకు, మొక్కజొన్న, వరి, అరటి, పసుపు, ఆలుగడ్డ, మునగ, రబీ కంది తదితర పంటలు సాగులో ఉన్నాయి. గతేడాది రబీలో 2.30లక్షల ఎకరాల్లో రబీ పంట సాగయ్యింది. ఈ ఏడాది కూడా అంతేస్థాయిలో రబీ పంటలు సాగులో ఉండే అవకాశం ఉన్నట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది.

ఎమ్మెల్సీ ఓటర్లు@ 77,962

- ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ ఓటర్ల తుది జాబితా విడుదల
- 71 మండలాల్లో 174 పోలింగ్ స్టేషన్లు



సంగారెడ్డి జోన్: ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. తుది జాబితాను బట్టి మొత్తంగా ఉమ్మడి మెదక్‌లో 77,962 మందికి ఎమ్మెల్సీ ఓటుహక్కు లభించింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 71 మండలాల్లో 174 పోలింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాటు చేశారు. పట్టభద్రులలో ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేటలో 32,589గా ఉండగా, ఉపాధ్యాయులలో సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా 32,12గా ఉన్నారు. గతేడాది డిసెంబరు 30న ప్రకటించిన తుది జాబితాలో 71,622మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం విడుదల చేసిన జాబితాలో 77,962 మంది ఓటర్లు ఉన్నారు. అంటే 6,340 మంది ఓటర్లు పెరిగారు.

జిల్లాల వారీగా పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటర్ల వివరాలు

జిల్లా	పట్టభద్రులు	ఉపాధ్యాయులు	మొత్తం
సంగారెడ్డి	25,652	2,690	28,342
మెదక్	12,472	1,347	13,819
సిద్దిపేట	32,589	3,212	35,801

చెర్లగూడెంలో నిరుపయోగంగా ఉన్న డంపింగ్ యార్డు

మక్త్ అల్లూరులో డంపింగ్‌యార్డు

చెత్తశుద్ధిపై చిత్తశుద్ధి ఏది?

రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. కంది మండలంలోని ఏ పంచాయతీలో కూడా ఇవి వినియోగంలో లేవు. ప్రజలు తడి,పొడిచెత్తను ఇవ్వకపోవడంతో వీటికి పనిలేకుండా పోయింది.

– కంది(సంగారెడ్డి)

సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం

భిన్న రంగాలపై చెరగని ముద్ర

- తెలంగాణ ఉద్యమంలో ఆర్.సత్యనారాయణ పదవీత్యాగం ఎనలేనిది
- టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం
- సంగారెడ్డిలో సంస్మరణ సభ

సంగారెడ్డి టౌన్: విద్యార్థి నాయకుడిగా.. సామాజిక ఉద్యమకారుడిగా.. జర్నలిస్టుగా రాజకీయ నాయకుడిగా ఉమ్మడి మెదక్ జిల్లాపై మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ చెరగని ముద్రవేశారని టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ రంగాలపై ఆర్.సత్యనారాయణ ఎనలేని ప్రభావం చూపారని చెప్పారు. ఆయన సేవలను చిరకాలం గుర్తుంచుకునేలా సన్నిహితులు, ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ జిల్లాలో ఆర్ .సత్యనారాయణ విగ్రహం ఏర్పాటుతోపాటు ఆయన సేవలను స్మరించుకునేలా చేసే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దివంగత మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ సన్నిహితులు శనివారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సంస్మరణ సభలో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడారు. తెలంగాణ విద్యావంతుల వేదికలో కలిసి పనిచేశామని, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జలవనరులు, వ్యవసాయ సంక్షోభం కాలుష్యము అస్పృశ్యత వంటి అనేక సామాజిక అంశాలపై సత్యనారాయణ వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో కలిసి ఉద్యమాలు నిర్మించారని ఆయన సన్నిహితులు స్మరించుకున్నారు. త్వరలో ప్రత్యేక సంచిక తీసుకురావాలని నిర్ణయించారు. ఆయన పేరిట వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్న వారికి అవార్డు ఇవ్వాలని తీర్మానించారు. సంస్మరణ సభలో వై.అశోక్ కుమార్, కళింగ కృష్ణకుమార్, బీరయ్య యాదవ్, నవాబు రాచిరెడ్డి, కెంపుల రాజు, కల్వల మల్లికార్జున్ రెడ్డి, విష్ణు ప్రసాద్, పీవీ రావు, రాములు తదితరులు ఆర్ సత్యనారాయణతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్-2, హైదరాబాద్
ఇ.నం. 1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదుట, ఆర్‌టీసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500 020. ఫోన్ : 040-23461614, ఇ-మెయిల్ : sbi.20945@sbi.co.in

చర మరియు స్థిర ఆస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
అనుబంధం-IV-A (రూల్ 8(6) & 9(1)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర మరియు స్థిర ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చర మరియు స్థిర ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 17-03-2025న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

	రిజర్వు ధర	బయానా
1. M/s. S.R. అగ్రో ఎక్స్‌పోర్ట్స్ ఇండియా లిమిటెడ్ (CIN-U74900TG2010PLC067214), ఇ.నం. 8-3-214/15, ఫ్లాట్ నం. ఎస్2, సప్తగిరి అపార్ట్‌మెంట్స్, శ్రీనివాస నగర్ (వెస్ట్), ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500 038.		
సేల్ డీడ్ నం. 4438/2010, తేది : 21-08-2010 ప్రకారం M/s. S.R. అగ్రో ఎక్స్‌పోర్ట్స్ ఇండియా లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని డైరెక్టర్లు శ్రీ కె. రామకృష్ణారెడ్డి తండ్రి శ్రీ కె. సాంబశివ రెడ్డి పేరున ఉన్న, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల (మండలం), శంకరాయపల్లి గ్రామం, సర్వే నం. 7/ఎఎ లోని 2.00 ఎకరాలు లేదా 9680 చ.గజాల విస్తీర్ణం కలిగిన భూమి మరియు భవనంతోపాటు ప్లాంట్ అండ్ మెషినరీ యావత్తు. **సరిహద్దులు : తూర్పు :** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పశ్చిమం :** శ్రీ షాగ రాములు భూమి, **ఉత్తరం :** షాగ పాండు భూమి,**దక్షిణం :** 30 అడుగుల వెడల్పు రోడ్డు.	రూ. 1,20,00,000.00	రూ. 12,00,000.00
	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-	
మెషినరీ / ఎక్విప్‌మెంట్ వివరణ : (1) రియాక్టర్స్ (MS7KL-1 No., SS7KL-1 No. & SS4KL-1 No.)-3 Nos. (2) ఓపెన్ టాప్‌తో SS రియాక్టర్ (6 KL) - 1 No., (3) ఓపెన్ టాప్‌తో FRP రియాక్టర్ (4 KL) - 1 No., (4) ఫిల్టర్ క్లాత్‌తో ఫిల్టర్ ఫ్రెస్ – ప్లేట్ ఫ్రేం టైప్ - 2 Nos., (5) FRP ట్యాంకులు (5 KL) - రెక్టాంగులర్ మరియు ఓపెన్ టాప్ - 2 Nos., (6) SS ట్యాంకులు - 2 Nos., (7) గోడౌన్ వద్ద SS ట్యాంకుతో డ్రమ్ ఫ్లాకర్ - 1 No., (8) కూలింగ్ టవర్ (60TR-పహర్పూర్ మేక్ - 1 No., (9) MS చిమ్నీతోపాటు స్టీమ్ బాయిలర్ (3 TPH) కంప్లీట్ సెట్ - 1 Set., (10) MS రామెటీరియల్ స్టోరేజ్ ట్యాంకులు (100 MT) - 3 Nos., (11) FRT ట్యాంకులు, (12) సకల విధ మెషినరీ, ఎక్విప్‌మెంట్, పంపులు, పైపింగ్, వాల్యులు మొ॥ LS, (13) ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డులు, కేబుల్స్ మొ॥ LS.	రూ. 35,00,000.00	రూ. 3,50,000.00
	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-	
సేల్ డీడ్ నం. 3329/2009, తేది : 21-04-2009 ప్రకారం శ్రీమతి జి. శకుంతల భర్త శ్రీ జి. హనుమంతరావు పేరున ఉన్న, తెలంగాణ, సంగారెడ్డి (జిల్లా), అమీన్‌పూర్ (గ్రామం మరియు మండలం), సర్వే నం. 108, జనచైతన్య సాయి రాజేశ్వరి లే-అవుట్‌లోని 200 చ.గ.ల విస్తీర్ణపు ఓపెన్ ప్లాట్ నం. 300 యావత్తు. **సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నం. 299, **పశ్చిమం :** ప్లాట్ నం. 301, **ఉత్తరం :** 30 అడుగుల వెడల్పు, **దక్షిణం :** ప్లాట్ నం. 322 భాగం.	రూ. 1,02,00,000.00	రూ. 10,20,000.00
	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-	

ఆస్తి యొక్క ఏవైనా తదుపరి వివరాల కొరకు సంప్రదించండి :
శ్రీ ప్రదీప్ దాకే, చీఫ్ మేనేజర్, 88864 40097 మరియు శ్రీ నాగ ప్రసాద్, చీఫ్ మేనేజర్, 98662 35895.

బహిరంగ ఇ-వేలం తేది మరియు సమయం : 17-03-2025న ఉ. 11.30 గం. నుండి మ. 3.30 గం. వరకు
ప్రతిసారీ 10 నిమిషాల అపరిమిత విస్తరణల క్లాజ్‌తో

గమనిక : 1) బిడ్లు ఫ్యాక్టరీ భూమి మరియు భవనంతోపాటు ప్లాంట్ అండ్ మెషినరీ బిడ్ వేసినప్పుడు మాత్రమే స్వీకరించబడును. 2) ప్లాంట్ అండ్ మెషినరీ కొరకు బిడ్ వేయనిచో వేలం అధీకృత అధికారి ద్వారా రద్దు చేయబడుతుంది. 3) కాగోరు కొనుగోలుదారు / అత్యధిక బిడ్డరు చట్టబద్ధ బకాయిలు ఏవైనా ఉంటే వాటన్నింటినీ మరియు వేలం కొనుగోలుకు సంబంధించి వర్తించు పన్ను బకాయిలు కూడా భరించాలి. 4) ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే, ఉన్నది ఉన్నట్లుగా, అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ లేని" ప్రాతిపదికపై** నిర్వహించబడుతుంది. 5) అధీకృత అధికారి ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తులకు సంబంధించి ఆస్తి పన్నులు, సొసైటీ బకాయిలు, విద్యుత్ బకాయిలు మొ॥వంటి చట్టబద్ధ బకాయిలతోపాటు బ్యాంకుల రికార్డు ప్రకారం తెలియజేసినవి మినహా ఎటువంటి తాకట్టు రుణభారము లేదా క్లెయిమ్‌లు లేవు. 6) అయినప్పటికీ ఏవైనా మిగిలిన బకాయిలు, ఛార్జీలు / పన్ను బకాయిలు కొరకు బ్యాంకు బాధ్యత వహించదు మరియు అది కొనుగోలుదారు యొక్క స్వంత బాధ్యతగా ఉంటుంది. 7) కాగోరు బిడ్డర్లు / వేలం కొనుగోలుదారులు ఆస్తి / ఆస్తుల తాకట్టు రుణభారం, టైటిల్ గురించి తమ స్వంత స్వతంత్ర విచారణలు చేసుకొని తనిఖీ చేసి, తమకు తాము సంతృప్తి చెందవలెను. 8) అధీకృత అధికారి ఎటువంటి కారణములు తెలుపకుండా స్వీకరించబడిన బిడ్లు అంగీకరించుటకు / తిరస్కరించుటకు హక్కు కలిగి ఉన్నారు మరియు అతని నిర్ణయమే తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : **https://www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, బయానా, వేలం వివరాలు మొ॥వాటి కోసం దర్శించండి : సర్వీస్ ప్రొవైడర్ : **M/s PSB Alliance** యొక్క **https://ebkray.in/eauction-psb/bidder-registration,** ఇ-వేలం పోర్టల్ : **https://www.ebkray.in** & టోల్ ఫ్రీ నంబరు : **+91-8291220220,** మెయిల్ ఐడి : **support.ebkray@psballaince.com.**

గమనిక : ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలానికి ఒక రోజు ముందుగా PSB Alliance తో ప్రీ-బిడ్ బయానా డిపాజిట్ చేయాలి. PSB Alliance's బ్యాంక్ ఖాతాలో చెల్లింపు స్వీకరించిన తర్వాత మాత్రమే బిడ్డరుకు ప్రీ-బిడ్ బయానా క్రెడిట్ చేయబడుతుంది మరియు ఇ-వేలం వెబ్‌సైట్‌లో అట్టి సమాచారం అప్‌డేట్ చేయబడుతుంది. దీనికి బ్యాంకింగ్ ప్రక్రియ ప్రకారం కొంత సమయం పడుతుంది, కనుక బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనం దృష్ట్యా ఆఖరి నిమిషంలో ఏవైనా సమస్యలను నివారించుటకు తగినంత ముందుగా ప్రీ-బిడ్ బయానా మొత్తాన్ని దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు.

ఏవైనా స్పష్టీకరణలు లేదా అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించిన తదుపరి వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్రదించండి : **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్-2, హైదరాబాద్, ఇ.నం. 1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదుట, ఆర్‌టీసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500 020.**

ప్రదేశం : హైదరాబాద్
తేది : 06-02-2025

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-2, హైదరాబాద్

క్లుప్తంగా

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థులతో హెచ్ఎం, పీఈటీ

నంగునూరు(సిద్దిపేట): జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఇద్దరు గట్లమల్యాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం రమేశ్, పీఈటీ రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ.. ఇటీవల తూప్రాన్‌లో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన బీ.ఈశ్వరి, డీ.అను చక్కటి ప్రతిభ కనబర్చారన్నారు. 13 నుంచి 16 వరకు మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. జాతీయ జట్టుకు ఎంపికైన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆయిల్‌ఫామ్ ఫెడరేషన్ ఫార్మర్స్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షురాలు రేణుక, వేణుగోపాల్, గ్రామ ప్రజలు అభినందించారు.

మంజీరా వాగులో మృతదేహం లభ్యం

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మంజీరా వాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన చిలప్‌చెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో గల చాముండేశ్వరీ ఆలయ సమీపంలో చోటు చేసుకుంది. శనివారం ఎస్ఐ నర్సింలు కథనం మేరకు.. మంజీరా వాగులో మృతదేహం తేలియాడుతుందనే సమాచారం రావడంతో ఘటనా స్థలానికి వెళ్లి గజ ఈతగాళ్లతో వెలికి తీయించామన్నారు. మృతుడి వయసు సుమారు 40 ఏళ్లు ఉంటుందని, ఒంటిపై లేత ఆకుపచ్చ రంగు షర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంటు, చేతికి వాచ్ ధరించి ఉంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

గజ్వేల్‌లో మరో మృతదేహం

గజ్వేల్‌రూరల్: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభించిన ఘటన శనివారం గజ్వేల్ పట్టణంలో వెలుగుచూసింది. గజ్వేల్ సీఐ సైదా కథనం మేరకు.. పట్టణంలోని 11వ వార్డు (ఢిల్లీవాల హోటల్)లోని శివయ్య అనే వ్యక్తికి చెందిన పెంకుటింట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తలుపులు తెరిచి చూడగా కుళ్లిన స్థితిలో బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్న వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వయసు సుమారు 35 ఏళ్లు ఉండి వారం రోజుల కిందట మృతి చెందినట్లు తెలుస్తుందన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని సీఐ సైదా తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

SERVICES

BUSINESS SERVICES

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును 9160077916 స్పాట్ క్యాష్. [SCA25001608]

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిగ్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 9643010487, 8376089771, 011-25920179 [DA-6200]

WANTED

■ త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K. Ph:8520980099, 8520874499 [SCA25001603]

■ చైతన్య గోల్డెన్ ఛాన్స్ 10th, ఇంటర్, డిగ్రీ ఏప్రిల్ పరీక్షలో 100% పాస్ గ్యారంటీ ఫైన్‌తో అడ్మిషన్ కలవు. ఫోన్: 7680887077 [SCA25001604]

■ రియల్ ఎస్టేట్ Co.HYD, కోకాపేట్, శంకర్‌పల్లిలో విల్లాస్/ప్లాట్స్ సేల్స్‌కై మార్కెటింగ్ Exe. జీ+కమీషన్+ 2బీలర్+రూం+భో ఫ్రీ, Age:30, నె.లక్ష రూ.ఫ్రెష్/Exp. Ph: 7416396781 [HA-15432]

■ Wanted any Degree holder to work in Field Investigation (FI) across AP & TS in a reputed audit firm. Interested persons (male only) send bio data mail kowthahr@gmail.com ✆ 70323 71423 / 99639 75952 [B-489]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన ఏదైన ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాపన్నపేట మండలంలోని నర్సింగరావుపల్లి అనే గిరిజన తండా అది. అక్కడో గిరిజనుడు ఆవులనుద్దేశించి 'యే బింగరి.. గోదారి.. ధోళి..వుడి.. యౌడియా.'అని అరుస్తున్నాడు. ఇదేంటి అర్థం కాని భాష అనుకుంటున్నారా! అవును అది గిరిజన భాష. మొదట ఉన్నది గోమాతల పేర్లు. యౌడియా అంటే ఇటు రా అని అర్థం. గోవులను మేతకు తీసుకెళ్లేందుకు వాటిని ఇలా పురమాయిస్తున్నాడు తులసీరాం అనే గిరిజనుడు.

– పాపన్నపేట(మెదక్):

గోకులం.. ఇది గిరికులం

మొదల్లకుంట తండా

గోమందల నిలయాలుగా మొదల్లకుంట, నర్సింగరావుపల్లి తండాలు

- జంట తండాల్లో 250 పైగా ఆవులు
- లేగ దూడలతో కాసులు
- గో సంపద పరిరక్షణలో గిరిజనులు

పాపన్నపేట మండలం నర్సింగరావుపల్లి, మొదల్లకుంట తండా గిరిజనులు ఆవులను పెంచుతూ ఉపాధి పొందుతున్నారు. నర్సింగరావుపల్లిలోని సామ్యా, తులసీరాం, అమ్రూ, లక్ష్మణ్, మొదల్లకుంటలోని ధర్మా, ఫకీరా కుటుంబీకులు తర తరాల నుంచి ఆవులను పెంచుతున్నారు. కండలను కరిగించి కొండలను పిండి చేసి.. రాళ్ల భూమిలో రతనాలు పండించే గిరి పుత్రులు మూగ జీవాలను పోషించడంలోనూ అంతే శ్రద్ధ చూపుతున్నారు. ఒక్కో ఆవు నుంచి యేటా రూ.10 వేల వరకు ఆదాయం వస్తుంది. ఇళ్ల ముందు తెల్లని ఆవుల మందలు మంచు దుప్పట్లను తలపిస్తాయి. అంబా అనే కూతతో మొదలయ్యే వారి జీవన పయనం సూర్యాస్తమయం వరకు చెట్లు గుట్టలతో.. వాగు వంకలతో.. పచ్చని పంటల మధ్య గడుస్తుంది.

సేంద్రియ ఎరువులు.. లేగ దూడలు

గో సంపదతో గిరిజనులు బహుళ ప్రయోజనాలు పొందుతున్నారు. ఆవు మల, మూత్రాలతో సేంద్రియ ఎరువులు తయారు చేసుకుంటున్నారు. ఆరోగ్యానికి హాని చేసే క్రిమి సంహారకాలు, రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో పంటలు పండించుకుంటున్నారు. ఆవులు యేటా ఒక ఈత ఈనుతాయి. రెండేళ్ల వయస్సుండే లేగ దూడ సుమారు రూ.20 వేల ధర పలుకుతుంది. గోవుల పాలు మాత్రం అమ్మకుండా కేవలం ఇంటి వినియోగానికే వాడుకుంటారు. మిగితా వాటిని దూడలకు వదులుతుంటారు. పుణ్య కార్యక్రమాలకు గోవు పేడ, మూత్రం, పిడకలు ఉచితంగా ఇస్తుంటారు. నూతన గృహ ప్రవేశాలకు సైతం ఆవులను ఉచితంగానే పంపుతుంటామని గిరిజనులు చెబుతున్నారు.

అడవిలో మేతకు వెళ్తున్న ఆవుల మంద

పచ్చి మేత.. తాగు నీళ్లు కరువై

జంట తండాలకు సుమారు 3 కిలో మీటర్ల దూరంలో మంజీరా పరివాహ ప్రదేశం ఉంది. ఒకప్పుడు నిజాంసాగర్ శికం భూమి పచ్చని గడ్డితో కళకళలాడేది. దీంతో ఈ రెండు తండాలకు చెందిన ఆవుల మందల మేతకు కరువుండేది కాదు. నదిమడుగుల్లో కావాల్సినంత తాగు నీరు ఉండేది. రాను రానూ పరిస్థితులు మారాయి. శికం భూములను సైతం వదలకుండా పంటలు సాగు చేస్తున్నారు. దీంతో ఆవుల మందలు ఆకలి కేకలతో విలవిల లాడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అడవిలోకి వెళ్తున్నాయి. అక్కడ కూడా పచ్చి గడ్డి దొరక్క లేకుండా పోతుంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో మూగ జీవాలను అమ్మకానికి పెడుతున్నారు. కొన్నింటిని కటికె వాళ్లకు, మరి కొన్ని పెంపకానికి విక్రయిస్తున్నట్లు తెలిపారు. గో సంరక్షణ కోసం ప్రభుత్వం నెల నెలా కొంత నగదు ఇవ్వాలని, గోశాలలు ఏర్పాటు చేయాలన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి.

బోరు నీటితో మూగ జీవాల కోసం ఏర్పాటు చేసిన నీటి మడుగు

దూడకు పాలు ఇస్తున్న ఆవు

దొరికింది మేసి, మూగ వేదనతో ఇళ్లకు మళ్లుతున్నాయి. ఎండా కాలం వచ్చిందంటే చాలు, గుక్కెడు నీటికి ఇబ్బందే. ఇళ్ల ఎదుట స్థలం కూడా

కన్యాదానంతో పాటు గోదానం

కన్యాదానంతో పాటు గోదానం చేయడం మా ఆనవాయితీ. ఆడపిల్ల కట్నం కింద నా మనవరాళ్లు వీణ, పీక్లిలకు ఆవు, దూడలను దానంగా ఇచ్చాం. నా పొలానికి పశువుల పేడతో తయారైన ఎరువును వాడుతా. ఒకప్పుడు మా ఇంట్లో 300 ఆవులు ఉండేవి. రోజు రోజుకూ వాటి పోషణ భారమవుతోంది. మేపడానికి వెళ్లే మనిషికి అన్నం, బట్టలు పెట్టి, యేటా రూ.లక్ష జీతంగా ఇవ్వాలి. మేతకు పచ్చిగడ్డి, తాగు నీరు దొరకడం లేదు.ముఖ్యంగా వేసవి కాలంలో పరిస్థితి దారుణం. దీంతో మూగ జీవాలను అమ్మక తప్పడం లేదు.

– ధర్మా, మొదల్లకుంట తండా

పోషణ కోసం నగదు ఇవ్వాలి

నాకు తెలిసిన ప్పటి నుంచి ఆవులను మేపడానికి వెళ్తున్నాను. ఉదయం 10 గంటలకు ఆవులతో కలసి అడవిలోకి వెళ్తుంటా. తిరిగి సాయంత్రం 7 గంటలకు ఇంటికొస్తా. ఆవులంటే నాకు ప్రాణం. ఒక్కో ఆవుకు ఒక్కో పేరు పెట్టుకున్నా. నేను పిలిస్తే అవి ఆగిపోతాయి. అడవిలో నీరు దొరకదు. అందుకే మా తండా వాసులు బోరు నీళ్లతో ఒక మడుగు తయారు చేశారు. రాను రాను మేత దొరకడం లేదు. ఆవుల పెంపకం, వాటి మేత కోసం ప్రభుత్వం నెలకు కొంత నగదు ఇవ్వాలి.

– తులసీరాం, నర్సింగరావుపల్లి

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని ఆత్మహత్య

పటాన్‌చెరు టౌన్: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. రాజస్థాన్‌కు చెందిన గంగ విషన్ (21) నెల రోజుల కిందట అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో గల సాయి అంబికా కాలనీకి వచ్చాడు. వీరి గ్రామానికి చెందిన వికాస్, మహేందర్‌తో ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. తనకు జీతం సరిపోడం లేదని దీంతో అప్పులు చేయాల్సి వస్తుందని స్నేహితులతో చెప్పుకునేవాడు. శుక్రవారం సాయంత్రం తీవ్ర మనస్తాపంతో రూమ్‌లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి సోదరుడు మహిపాల్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అనారోగ్య సమస్యలతో యువకుడు

శ్రీవర్ధన్‌రెడ్డి (ఫైల్)

మనోహరాబాద్(తూప్రాన్): ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం మేరకు.. మండలంలోని ధర్మరాజ్‌పల్లి గ్రామానికి చెందిన యాంజాల్ లక్ష్మారెడ్డి, అనిత దంపతులు కొన్నేళ్లుగా దండుపల్లి గ్రామంలో జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు శ్రీవర్ధన్ రెడ్డి (24) ఉన్నా రు. కూతుళ్ల వివాహం జరిగింది. కుమారుడు డిగ్రీ పూర్తి చేసి ఇంటివద్దనే ఉంటూ బయట దేశానికి వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. కొద్ది రోజులుగా శ్రీవర్ధన్ రెడ్డి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పొలం వద్ద గుర్తు తెలియని వ్యక్తి..

సిద్దిపేటఅర్బన్: గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో శనివారం వెలుగు చూసింది. సిద్దిపేట త్రీటౌన్ పోలీసుల కథనం మేరకు.. మిట్టపల్లి గ్రామ శివారులో అమీర్‌ఖాన్‌కు చెందిన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకున్నాడని స్థల యజమాని పోలీసులకు తెలిపాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతుడి ఆచూకీ కోసం వెతకగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడి వయసు 35 నుంచి 38 ఏళ్లు ఉంటుందని, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడి ఎడమ చేతిపై తనూజ అనే పేరు ఇంగ్లిషులో పచ్చబొట్టు వేసి ఉంది. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించామని, వివరాలు తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. భూమి యజమాని అమీర్‌ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ బంగారంతో మోసం

- నలుగురిపై కేసు నమోదు
- నర్సాపూర్ ముత్తూట్ మినీ ఫైనాన్స్‌లో వెలుగులోకి

నర్సాపూర్: నకిలీ బంగారం పెట్టి తూకంలో మోసం చేసిన నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ లింగం కథనం మేరకు.. శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుండె రాజు నర్సాపూర్‌లోని ముత్తూట్ మినీ ఫైనాన్స్ షేర్ ఆఫీసులో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన సురేశ్, ఆకాశ్‌లతోపాటు సంస్థలో బంగారం తనిఖీ చేసి ఆమోదించే ప్రవీణ్‌తో కలిసి నకిలీ బంగారంతోపాటు తూకంలో మోసం చేసి ముత్తూట్ మినీ ఫైనాన్స్ షేర్ సంస్థ నుంచి రూ.7,20,356 తీసుకున్నారు. ఈ విషయం బయట పడగానే రాజు విధులకు రావడం మానేశాడు. సంస్థ రీజినల్ మేనేజర్ ముప్పాల రాజు ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

వ్యక్తికి గాయాలు

గజ్వేల్‌రూరల్: బైక్‌ను కారు ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. రాయపోల్‌కు చెందిన కర్ణాకర్ శనివారం బైక్‌పై బేగంపేట నుంచి గజ్వేల్ వైపు వస్తున్నాడు. ఇదే క్రమంలో గజ్వేల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న కారు కోమటిబండ సమీపంలో ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి బైక్‌పై వస్తున్న కర్ణాకర్‌ను ఢీకొంది. సమాచారం అందుకున్న 108 వాహన పైలెట్ శ్రీకాంత్, ఈఎంటీ వర్షిత ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సాహిత్యంపై అంబేడ్కర్ చెరగని ముద్ర

- అసమానతలను అధిగమించే చైతన్యం
- పాఠ్య ప్రధానమైన చర్చ అవసరం
- సెమినార్‌లో వక్తలు

సిద్దిపేటజోన్: తెలుగు సాహిత్యంపై అంబేడ్కర్ చెరగని ముద్ర వేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక విపంచి ఆడిటోరియంలో శనివారం రాత్రి ప్రజాస్వామిక రచయితల వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం–అంబేడ్కర్ ప్రభావం అనే అంశంపై పలువురు మాట్లాడారు. సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. సిద్దిపేటలో రెండు రోజుల పాటు సదస్సు జరగడం సంతోషంగా ఉందన్నారు. అంబేడ్కర్ ఒకప్పుడు మనుధర్మం మీద పోరాటం చేస్తే, ప్రస్తుతం అదే మనుధర్మం పునరుద్ధరణ చేసే ప్రయత్నాలు జరుగుతున్నట్టు పేర్కొన్నారు. అనుభవం అనేది జ్ఞానం ఆధారంగా, అధ్యయనం ఆధారంగా అనే రెండు రూపాల్లో వస్తుందని పేర్కొన్నారు. తెలుగు

సదస్సులో వక్తలు, రచయితలు

సాహిత్యం కూడా జ్ఞానం, అధ్యయనం అనే రెండింటి ద్వారా వస్తుందన్నారు. అంబేడ్కర్, గాంధీ, వివేకానంద లాంటి గొప్పవాళ్ల గురించి అధ్యయనం చేయకుండా మాట్లాడే వాతావరణం ప్రస్తుతం ఉందన్నారు. జీవితాన్ని ముందుకు నడిపే సాహిత్యాన్ని అధ్యయన రూపంలో చర్చ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠ్య ప్రధానమైన చర్చ అనేది చాలా ముఖ్యమన్నారు. అనంతరం ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. దళిత బహుజన సాహిత్యానికి అంబేడ్కర్ తాత్వికత అన్నారు. నేడు జరుగుతున్న సాహిత్యం, నడుస్తున్న చరిత్ర అంతా బహుజన, తాత్విక సిద్ధాంత పునాదుల మీద నడుస్తుందన్నారు. సదస్సులో తిరుపతి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మధు జ్యోతి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజాస్వామిక రచయితల వేదిక అధ్యక్షురాలు రజిత, ప్రొఫెసర్లు ఐలయ్య, కోటేశ్వరరావు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

రచనలపై అవగాహన

సిద్దిపేటఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో శనివారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రచనలపై అవగాహన కల్పించారు. వర్ధన్నపేట, భూపాలపల్లి డిగ్రీ కళాశాలల సహాయాచార్యులు వంగల సంపత్‌రెడ్డి, గుత్తికొండ చంద్రకళలు కౌముది, ఇల్లెందులు సరస్వతీదేవి రచనలను గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల తెలుగుశాఖ అధ్యక్షుడు మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కవుల జీవితాలను అధ్యయనం చేస్తూనే వారి రచనలు చదవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత తెలుగు అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు పిట్ల దాసు, వెంకటరమణ, శైలజ, సాయిసురేష్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తూ ఆరుగురు అరెస్ట్

నంగునూరు(సిద్దిపేట): గంజాయి తాగుతూ ఇతరులకు విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. రాంపూర్ క్రాస్ రోడ్డు వద్ద గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో శుక్రవారం రాజగోపాల్‌పేట ఎస్ఐ ఆసీఫ్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఆరుగురు నిందితులను పట్టుకొని 508 గ్రాముల గంజాయి, రెండు మోటారు సైకిళ్లు, ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారించగా అప్పలాయి చెర్వు గ్రామానికి చెందిన నాయిని రాజశేఖర్ రెడ్డి, జేపీ తండాకు చెందిన గుగులోత్ ప్రవీణ్ ఆసిఫాబాద్ జిల్లా చెరిమేరి మండల కేంద్రానికి చెందిన రవి వద్ద రూ.10 వేలకు కిలో చొప్పున రెండు కిలోల గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిసింది. చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి రూ.900కు విక్రయిస్తుండగా ఇద్దరితో పాటు అప్పలాయి చెర్వుకు చెందిన నాయిని రాంరెడ్డి, రంగదాంపల్లికి చెందిన రోంపల్లి నరేశ్, బద్దిపగకు చెందిన అలకుంట రాకేశ్, గుగులోత్ రాజ్‌కుమార్ పట్టుకొని శనివారం రిమాండ్‌కు తరలించామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీను

ముగ్గురు మహిళలు అదృశ్యం

కూలీ పనులకని వెళ్లి..

దుబ్బాకటౌన్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన దుబ్బాక పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై గంగరాజు కథనం మేరకు.. దుబ్బాక పట్టణానికి చెందిన కారంకంటి గంగ (45) కూలీ పని చేస్తూ కుమార్తెతో జీవనం కొనసాగిస్తుంది. రోజు మాదిరిగానే శనివారం కూలీ పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. కూతురు వీణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంటి నుంచి వెళ్లి..

సంగారెడ్డి క్రైమ్: మహిళ అదృశ్యమైన ఘటన పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రమేశ్ కథనం మేరకు.. సంగారెడ్డి పట్టణానికి చెందిన ఇందూరి మల్లికార్జున్ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రతి రోజూ ఇంట్లో తన వల్లే అత్తామామలకు గొడవలు జరుగుతున్నాయని మల్లికార్జున్ భార్య అవ్వమ్మ భావించి 7వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బైరాన్‌పల్లి గ్రామంలో..

మద్దూరు(హుస్నాబాద్): మహిళ అదృశ్యమైన ఘటన మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ షేక్ మహబూబ్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన పుష్పాల సింధుప్రియ (25) శుక్రవారం అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయింది. భర్త పుష్పాల కనుకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుల గణనలో తక్కువ చూపడం సరికాదు

సిద్దిపేటకమాన్: కుల గణనలో మున్నూరు కాపులను తక్కువ సంఖ్యలో చూపించడం సరికాదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన ద్వారా బీసీలు 42 శాతం ఉన్నారని అందులో మున్నూరు కాపులు 8 శాతం మాత్రమే ఉన్నారనడం పూర్తిగా అవాస్తవం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో మున్నూరు కాపులు 18 శాతం ఉన్నట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. వాస్తవ లెక్కలను ప్రజల ముందు ఉంచాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శంకర్, శేఖర్, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిమెంట్ నిర్మాణాలకు డిమాండ్

- రోజురోజుకూ పెరుగుతున్న వినియోగం
- ఇటుకలు, రింగులు, స్తంభాలు
- జిల్లాలో జోరుగా తయారీ కేంద్రాలు
- ఉపాధితోపాటు ఆదాయం

హత్నూర(సంగారెడ్డి): గతంలో ఇంటి నిర్మాణాలకు మట్టి ఇటుకలు, కలప కిటికీలను వాడేవారు. నేడు నిర్మాణ రంగంలో మార్పులు చోటు చేసుకొని సిమెంట్ రింగులు, కిటికీలు, వెంటిలేటర్లు వినియోగిస్తున్నారు. ఎక్కువగా సిమెంట్‌తో తయారు చేసిన వాటికే మొగ్గు చూపుతున్నారు. అలాగే, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం, పేద మధ్య తరగతి కుటుంబాల గృహ నిర్మాణాలు, ఇతర బహుళ అంతస్తుల నిర్మాణం కోసం సిమెంటు ఇటుకల సరఫరా పెరిగింది. రియల్ ఎస్టేట్ పుణ్యమా అని భూములకు ప్రహరీ గోడలను సైతం సిమెంట్ పలకలతోనే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో డిమాండ్‌కు అనుగుణంగా సిమెంట్ ఇటుకలు, కిటికీలు, రింగుల తయారీ కేంద్రాలు జిల్లాలో బాగా వెలిశాయి. హత్నూర మండలంలోని పలు గ్రామాలతోపాటు సంగారెడ్డి, సదాశివపేట, జోగిపేట, పటాన్‌చెరు, జహీరాబాద్, పట్టణాలతో పాటు గ్రామాల్లో సైతం తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల కూలీలతో పనులు చేస్తున్నారు.

పది నుంచి 15 మందికి ఉపాధి

సిమెంటు ఇటుకలు, రింగులు తయారీ కేంద్రాల్లో ఒక్కో కేంద్రం వద్ద కనీసం 10 నుంచి 15 మందికి ఉపాధి లభిస్తోంది. ఏడాది పొడవునా కూలీలకు ఉపాధితోపాటు ఆదాయం లభిస్తోంది. సిమెంట్ వస్తువులను తయారు చేసే పరికరాలను తరలించేందుకు సులువుగా ఉండటంతో అధిక డిమాండ్ ఉన్న గ్రామాల్లోనే వ్యాపారులు తయారీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రహదారి పక్కన యూనిట్లను ఏర్పాటు చేస్తుండటంతో తయారు చేసిన వస్తువులు తీసుకెళ్లడానికి ప్రజలకు సులువుగా ఉంటుంది.

సిమెంట్ పలకలతో దేవులపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం

సిమెంట్‌తో తయారు చేసిన స్తంభాలు

అభిరుచిని బట్టి ఆకర్షణీయంగా

ఇటుకల తయారీకి సిమెంట్, రాతిపొడర్, సన్నటి సీకులు ఇతర పొడర్లను ముడి సరుకులను వినియోగిస్తున్నారు. ఇటుకలే కాకుండా అన్ని సైజుల రింగులు కిటికీలు, పూలతోటలో వెంటిలేటర్లు ఆకర్షించే విధంగా తయారు చేస్తున్నారు. వీటిని వారంపాటు ప్రతిరోజూ తడుపుతారు. వినియోగదారుల నుంచి వచ్చే అభిరుచి, ఆర్డర్లను బట్టి తయారు చేస్తున్నారు. హత్నూర మండలంలోని దౌల్తాబాద్, మంగపూర్, దేవులపల్లి, సిరిపుర, గోవిందరాజ్ పల్లి, నస్తిపూర్ తదిత